Regd No. N. 45 / M 3813

విడిపత్రిక ౦-౧-౧

గోలకొండపత్రిక

౧౦౭౪౮౩ ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను ఆషాఢ బ॥ ౧౦ (౩౧-౧౦-౧౩౫౧ ఫ.) గురువారము ● సంచిక ౭౭

కాకేససులో జర్మను సేనలు ముందుకు పోవుచుండుట

ఈజిప్టుపై శత్రు విమానాల దాడులు

జూలై ౨౯, ౩౦, అగస్టు ౧, ౨ తేదులలో వివిధ కేంద్రములనుండి వెడలిన యుద్ధవార్త లిటు తెలుపబడుచున్నవి–

చైనా

చైనాలో చేకియాంగు రాష్ట్రమందు ... నగరమువద్దనుండు జపానీయ సేనలకు ... జపానీయ సేనలతో సంబంధము లేకుండ చేయబడినది– చేకియాంగు ఆగ్నేయమునందు ... చైనీయ సేనలు ... [illegible]

[illegible]

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా ప్రాంతమందు జపానీయులకొరకు అవిమానాల స్థావరము ఏర్పరచబడిన దీవులపై ఆస్ట్రేలియా పక్షము వారి విమానాల దాడులు ప్రతి రోజు జరుగుచున్నవి– ఈవిధముగ న్యూగినీలోని ... [illegible]

[illegible]

అమెరికాలో జపానీయుల దండయాత్రకుట

[illegible]

ఈజిప్టు

[illegible]

రష్యా

[illegible]

ఇతరములు

[illegible]

హాంకాంగులో భారతీయులస్థితి

[illegible]

ఇండియాలో శత్రువులవేగులు

[illegible]

అల్యూషియను దీవులలో జపానీయులు

[illegible]

చైనాలో రూజ్వెల్టు ప్రతినిధి

[illegible]

ఈసారి సత్యాగ్రహపు తీవ్రలక్షణములు

రాజేంద్ర ప్రసాదు గారి ప్రకటన

జూలై ౨౯ తారీకున పాట్నాలో సదాకత్ ఆశ్రమములో బిహారు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వారి అంతరంగ సమావేశము జరిగినది– ఈసభలో ఉపన్యసించుచు రాజేంద్ర ప్రసాదు గారిట్లు చెప్పినారు:

పూర్వము వార్ధాలో ... [illegible]

[illegible]

ఇబ్రహీం పట్టణము

(స్వ-వి) ... [illegible]

[illegible]

కవిసార్వభౌముని స్మారక దినోత్సవము

హైదరాబాదు, ... [illegible]

అప్పువారి పండుగ

[illegible]

"విభేదములను తొలగింప బ్రిటిషు ప్రభుత్వము, భారత నాయకులును పూనుకొనవలెను"

చైనా పత్రిక విజ్ఞప్తి

వార్ధాతీర్మానమునుగురించి చీనాలో చంగు కింగులో స్ట్రెయిట్సుడెయిలీ న్యూసుపత్రిక జూలై 21వ తారీకున ప్రధానవ్యాసములో యిట్లు వ్రాయబడెను:-

"మిత్రమండలికివిజయముకలిగిన ఇండియాకు స్వాతంత్ర్యమువిధిగా లభించును. విజయమునకు ఇండియా స్వాతంత్ర్యమునకు విడదీయరాని సంబంధమున్నది. ఇండియాసుస్థిరముగానుండిన నేగాని మిత్రమండలికివిజయము కలుగదు. సహేతుకమైన పద్ధతిప్రకారము త్వరలోనే బ్రిటిషువారికిని భారతీయులకును సమాధానము కుదురునని ఆగస్టునెల 7వతారీకున బొంబాయిలో జరుగనున్న భారతకాంగ్రెసు కార్యసంఘసభలోసభ్యులందరు ముందుకలుగగల ప్రమాదమునుగురించి నిదానముగా ఆలోచింతురనియు తొందరపడి యెటువంటితీర్మానమును చేయరనియు మేము ఆశించుచున్నాము.

భారతీయులందరును మిత్రమండలితో కలిసి శత్రువులతో పోరాడివారిని ఓడించుటయేయిప్పుడు ముఖ్యకర్తవ్యమని మేము గట్టిగానమ్ముచున్నాము. కనుకయింకను కాలాతీతమైనయెడల ఇండియా బ్రిటను దేశములకు సమాధానముకుదర నేరదగునుకనుక వెంటనేఈరెండు దేశములకును సమాధానముకుదురవలెను-ఇండియాకు స్థిరత్వమింకను చాలఅధికముకావలెను. సమాధానముకుదిరేలాగు మామిత్రులైన బ్రిటనుదొరతనమువారే చేయవలెను. ఇది వారిచేతిలోపని. భారతకాంగ్రెసు నాయకులుకూడ సమాధానముకొరకు గట్టిప్రయత్నమును చేయవలెనని మేమిరెండుపక్షములవారికి సదాపరిక్షములేకుండ తెలియజేయుచున్నాము- త్వరలోనే సమాధానముకుదురునని ఆశించుచున్నాము-

ఆశాజనకమైనఒకవిషయమును యిటీవలనే మేము తెలుసుకొనగలిగితిమి.జర్మనీయిటలీదేశములజట్టులో చేరిన జపానువారు బ్రిటనుదేశమునకుకూడ శత్రువులేగనుక జపానువారుఇండియాను వశపరచుకొనుటకు బ్రిటనుదేశమువారును ఇండియాదేశమువారునుకూడ అంగీకరించరు- జపానువారిదివరకుచేసిన దారుణకృత్యములీరెండు దేశాలవారికికూడబాగుగా తెలిసియేయున్నది- జపానువారితోపోరాడుటకు ఇండియాలో మిత్రమండలిసేనలు సిద్ధముగానేయున్నవి- జపానువారుఇండియాలో ప్రవేశించకుండా మేము నిరోధింతుము- అవసరమైతే ఆయుధములను ధరించికూడావారితోయుద్ధము చేయుదుముఅని నెహ్రూ, మహాత్మగాంధిగార్లు మొదలైనకాంగ్రెసు నాయకులందరుమిక్కిలిస్పష్టముగా ప్రకటించుచున్నారు ఈవిషయములో యీరెండుదేశాలవారును పూర్తిగాఏకీభవించిరికనక యితర సమస్యలనుగురించికూడా కొద్ది మాయిమ్మక్రము లుతేకుండ పర్చింపవలెను-అందువల్లతప్పక సమాధానము కుదురును.

బ్రిటనుకు సూచన

ప్రస్తుతము బ్రిటిషుఇండియాలోని ప్రజలలో అసంతృప్తి మిక్కిలి హెచ్చుగా యున్నమాట నిజమే- వెంటనే యీఅసంతృప్తిని తగ్గింపకున్న బ్రిటిషువారు చేయలేకపోయినయెడల యదియింకను చాలఅధికమగును అందువల్ల బ్రిటనుఇండియా దేశములకుమాత్రమే కాక, మిత్రమండలిదేశములకన్నిటికికూడమిక్కిలి గొప్పనష్టము కలుగును- కనుక బొంబాయిలో భారతకాంగ్రెసు సంఘసభజరుగుటకు ముందుగానే బ్రిటిష ప్రభుత్వమువారు తగుచేయవలెను దూరదృష్టితోను రాజనీతిజ్ఞతతోను ఒకప్రకటనచేయవలెను- వారు కాంగ్రెసు నాయకులతో వెంటనే మళ్ళీ సంప్రదింపులు సాగింపవలెను- ఇండియాకు గౌరవప్రదమైనరీతిగా ఇండియా బ్రిటను దేశాలవారికి వెంటనే సమాధానము కుదురునని, ఇండియాకు స్వాతంత్ర్యము లభించునని గట్టి నమ్మకము కుదిరేటట్లు బ్రిటిషువారు భారతీయుల దగ్గరకు నమ్మకము కలిగించవలెను.

బ్రిటిషువారి ఔదార్యము

యథార్థముగా యీ సంకటస్థితి బ్రిటిషు జాతికి మిక్కిలి హెచ్చుగానున్నది- వారెల్లప్పుడును ఉదారభావముతో మంచిపద్ధతుల నే యేర్పరచుచుందురు. బ్రిటనులోని రాజకీయనాయకులు అధికమైన విజ్ఞానమును దూరదృష్టిని, విశాలభావమును కలిగియున్నారు- కేవలము పశుబలముమీద ఆధారపడిన దేశములవారిని పూర్తిగా ఓడించుటకే యిప్పుడీయుద్ధము జరుగుచున్నది-దీనిలో ముఖ్యభారము బాధ్యత బ్రిటిషువారే వహించిరి- విశ్వమానవజాతికి తమకూడా స్వాతంత్ర్యమును సమకూర్చుటకే మిత్రులు వారిప్పుడు పోరాడుచున్నారు కనుక మేముసూచించిన ప్రకారము భారతీయులకు సంతృప్తి కలిగించుటకు బ్రిటనుదొరతనమువారు వెంటనే ఒకప్రకటన చేయవలెను అది ఆశాజనకముగానున్నయెడల కాంగ్రెసువారిప్పుడు సత్యాగ్రహమును ప్రారంభించకూడదని మేము మనఃపూర్వకముగా చేసినసూచనను వారంగీకరింతురని నమ్మకము మాకున్నది-

కాంగ్రెసువారికి హితము

వార్ధాతీర్మానము బొంబాయిలో భారత కాంగ్రెసు సంఘమువారిప్పుడు స్థిరపరచకూడదు-శత్రుదేశములకు చేరిన దోపిడీగాండ్రు ఇండియాలో ప్రవేశించుటకు బ్రిటిషువారెంతమాత్రము అంగీకరించరు. వారు ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యమునిత్తురని బ్రిటిషువారిలో మామిత్రులు చాలమంది నేకసార్లు చెప్పియున్నారు.

మేము మరల రాయబారాలను జరుపుమని బ్రిటనుదొరతనమువారు వెంటనే ఒకప్రకటనను చేసినయెడల యిప్పుడు వారికి ప్రతికూలురుగా నున్న కాంగ్రెసువారు వారికనుకూలురగుదురు- ఇండియాలో మిత్రమండలికి నైతికముగనుఅర్థికముగానుకూడ బలముచాలాఅధికమగును-దీనివల్ల మిత్రమండలి దేశాలకన్నిటికికూడ మిక్కిలిగొప్పలాభము కలుగును,

కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించుటయును దానినడచివేయుటకు ఇండియాలోదొరతనమువారు కఠినవిధానము నవలంబించుటయును ఇప్పుడుజరిగెయెడల మిత్రమండలికి ప్రబలనష్టమువచ్చును శత్రుదేశాలకు మిక్కిలిగొప్పలాభముకూడ కలుగగలవు-

చీనాదేశీయులందరును ఇట్టిఅభిప్రాయపడుచున్నారు- చీనాకూడ యిప్పుడు మిత్రమండలి దేశాలలో ఒకటిగా నున్నదిగనుక నేమేము మనఃపూర్వకముగా బ్రిటిషువారికీవిషయమును తెలియజేసితిమి-

ఇండియాదేశ స్వాతంత్ర్యముకొరకుపోరాడుటలో భారతీయులు చీనాదేశస్వాతంత్ర్యమును నిలబెట్టుటకుకూడ సర్వవిధముల తోడ్పడవలెనని మేముకోరుచున్నాము-

ఇండియా స్వాతంత్ర్య సమస్య

న్యూయార్కు పత్రిక సూచన

జూలై 30వ తేదినాటి "న్యూయార్కు పోస్టు" పత్రిక సంపాదకీయవ్యాసములో భారతసమస్య పరిష్కారమునుగూర్చి ఈక్రిందిసూచన చేయబడినది:-

ఇండియా స్వాతంత్ర్యసమస్య మిత్రమండలిదేశాలకన్నిటికిని సంబంధించినదని మిత్రమండలివారుప్రకటించవలెను- ఇండియాలోయుద్ధమును జరిపించేసేనానాయకులసంఘములో బ్రిటను,అమెరికా,చీనా రష్యా, ఇండియాదేశముల సేనా నాయకులందరును నుండవలెను. వీరందరును కలిసి ఆలోచించి యుద్ధవ్యూహములనుయేర్పరచి యుద్ధమునునడిపింపవలెను- ఇట్టిసూచనను ఆదరస్కరించుటకు గాంధిగారు సాహసించజాలరు.

"మిత్రమండలి" యను సమగ్రముగు పెద్దసంస్థలో బ్రిటను, భారతదేశాలుచేరుట భారతసమస్యాపరిష్కారానికి సరియైనమార్గము- అప్పుడు మనయుద్ధాశయములకుకూడ నూతనతేజము కలుగును-

అమెరి ఉనుముల్పై వైస్రాయి కార్యవర్గసభ్యుల అసంతుష్టి

జూలై 31వ తేదిన ఢిల్లీలోరాజప్రతినిధి కార్యవర్గము అకస్మాత్తుగా సమావేశమయినది. ఇట్టి అకస్మాత్ సమావేశమునకుకారణమేమోయని ఢిల్లీలోవారు తీవ్రముగా ఊహించుచున్నారు. ఊహాలపై తేలినసారాంశమిది-

ఈమధ్యపార్లమెంటుకామన్సుసభలో అమెరిగారుచేసినప్రకటనచే వైస్రాయికార్యవర్గసభ్యులకు అసంతృప్తికలిగెనట- ఆంగ్లప్రభుత్వమునకు వైస్రాయి యీఘాటించుటను తెల్పవలెనని కార్యవర్గసభ్యులు కోరినట్లు తెలియుచున్నది-

"యుద్ధానంతరమున ఇండియాకు స్వపరిపాలనస్వాతంత్ర్య మివ్వబడునని క్రిప్సుచేసినవాగ్దానమునే చర్చిలుగారు స్పష్టముగ ప్రకటింపవలెను."

మరియు త్వరలో కేంద్రశాసనసభ మహాసభసమావేశమగుననియు తెలియుచున్నది-

వేరుసెనగనూనె

దీపములకు మంచివెలుగునిచ్చును

బర్మా శత్రువులచేచిక్కినదిమొదలు భారతదేశములోకిరసనాయిలుదొరకుట కష్టమయినది- పూర్వమువలె దేశమున ప్రమిదలలో నూనెపోసి వెలిగించుకొనుచుండిరి. అట్టియిండ్లుకూడ నేడు లాంతర్లతోనిండియున్నవి- ఈవిషయమున వర్ధాలోనిఅఖిలభారత గ్రామోద్యోగ సంఘమువారు లెక్కచేయగా సుమారు30మిలియనుల డాలరు లనూనెయు అంతకంటెఎక్కువ కరీమగలదీపములను విదేశములనుండిమనదేశమునకు దిగుమతి యగుచుండెనని తెలిసినది- భారతదేశములో నూనె తీయుటకుమిలుగింజలు విరివిగాపండును కనుక నూనెతో ప్రకాశించుదీపములను తయారుచేసినచో నూనెకొరకును దీపములకొరకును విదేశములకును నముదారవోయుడబ్బు మనదేశమునందే యుండుటయేగాక దానివలనఎందరో భారతీయులకు జీవనోపాధిదొరకుటయును సంభవించును-ఇట్టిఅభిప్రాయముతో సేవగ్రామములోనిపైసంఘమువారు యీవిషయములో కొన్నిపరిశోధనలు గావించి కొన్నికోట్లు క్రిందటగోపలాంతర్లు, మారికేను దీపములను తయారుచేసిరి-

ప్రస్తుతము వేరుసెనగనూనెయొక్కధర పడిపోయియున్నందున ఈకనిపెట్టబడిన దీపములకు ఈనూనెనుఉపయోగించవచ్చును- ఈక్రొత్తలాంతర్లుత్వరలో సేఅమ్మకమునకు సిద్ధము గావచ్చునని యుద్ధకారణముచే టిన్నులేక దుర్లభముగ నుండుటచేవాటిసప్లయికి కొంతఆలస్యమగుచున్నదనియు తెలియుచున్నది- (ఆంధ్రపత్రిక)

సత్యాగ్రహ తీర్మానము

"సత్యాగ్రహమునుగురించి కాంగ్రెసుచేసిన తీర్మానము సంస్థానప్రజలకుకూడ వర్తించు"నని గాంధిగారు కాంగ్రెసుసభ్యులతోడి సంభాషణలలోనూచించినట్లు తెలియుచున్నది- కావున సంస్థానములలోకూడ సత్యాగ్రహము బయలుదేరవచ్చునని ఊహింపబడుచున్నది-

క్రిప్సు సూచనలను అంగీకరించుటకై

ఆనేగారి హితము

లోకమాన్య బాలగంగాధరతిలకుగారి వార్షికోత్సవసందర్భములో జూలై 31వ నాడు పుసయమున నాగపూరులోజాతీయ విద్యాలయములో బహిరంగసభజరిగినది- ఆసభలో ఆనేగారుపన్యసించుచు లోకమాన్యుడుదేశమునకుచేసిన సేవను వివరించిరి- వార్ధాతీర్మానమునుగురించి యిట్లు చెప్పిరి- "ఇండియాలోతాత్కాలిక ప్రభుత్వవ్యవస్థయేర్పడకుండ బ్రిటిషువారుతమఅధికారమును వదలినయెడలదేశములోచాల అల్లరులు జరుగునుగనుక వెంటనేఅన్నిపార్టీలవారుకలిసి ఆలోచించి, మొండిపట్టుదలవదలుకొని సమాధానమునుకుదుర్చుకొనవలెను- తామేర్పరచదలచిన తాత్కాలికప్రభుత్వమునకు సంబంధించినవిధానమును కాంగ్రెసువారువెంటనే ప్రకటించవలెను కాంగ్రెసుముస్లింలీగుకు సమాధానము కుదిరినగాని యిదిసాధ్యముకాదు- క్రిప్సుగారి సూచనలు సమగ్రమైనవికావన్నను కాంగ్రెసువారువాటినంగీకరించవలెను- అట్లుచేసినయెడల అన్ని పార్టీలవారునుకలిసి ఆలోచించి ప్రభుత్వము నేర్పరచుటకు వీలగును-"

ఆనేగారు దక్షిణయిండియాలో సంచారము చేతురు- పిమ్మట ఆగస్టునెల రెండవవారములో వర్ధాకుపోయి మహాత్మునితోమాట్లాడుదురు-

రామగోపాల్ రావుగారి ఇల్లుసోదా- అభియోగము

[ఓ-వి-] కరీంనగరం ౨౦-౧౦-౪౧ ఫ-

౧౩౪౯ అమర్దాదు ౧౩౪౧ఫ, వాదు హైద్రాబాదు డివిజన్ ఎస్సైనీ యొక్క [౭౫]సూత్రము పై క్రింద నేరారోపణ కరీంనగరం న్యాయస్థానములో స్థిరపరుపబడినది- కర్యాదనిందితుని విజ్ఞప్తిపై ఈ న్యాయస్థానమువారు హైకోర్టుతీలు శ్రీ వి-రాంకిషన్ రావుగారి వాదనపై "నిందితునికి శిక్ష విధించినను రెండు వారములవరకు శేయి రూపాయలజమానతుపైనను, మరియు ముచ్చిల్కా పైనను ఉంచవలయునని అజ్ఞ ప్రసాదించిరి, అదియున్నిన్ న్యాయస్థానమున నిందితుని పక్షమున సమర్పింపబడినది-

౨౫ అమర్దాదు ౧౩౪౧ఫ-వాదు పోలీసువారి సాక్షులు తమ అడ్డప్రశ్నలు లేకుండా చెప్పిన వారి వాఙ్మూలముల సంగ్రహములు ఈ క్రింద తెలుపబడినవి-

వలీఖార్ట్రీ అను కరీంనగరం అమీనా (ముస్తఫ్) వాఙ్మూలమిట్లున్నది-

"న్యాయస్థానమువారిచ్చిన సోదా ఉత్తరువునకు మొదట నేరమునుగురించి నాకేమియు తెలియదు- సోదాజరిగినతరువాత, ఏమిదినములతర్వాత మహా తెమిూంగారికి విన్నయను తెలిసితిమి, వ్యయము గా కాగితములు పూర్తిగా స్వాధీనపరచుకొనబడినది శ్రీవారికి నివేదించితిమి- అదిన జరిగినదాని నివేదనపత్రమును పిడీవిని సంపూర్ణపరిశోధనచేయుటకై అజ్ఞనిచ్చిరి- గ్రామానికిసంబంధించిన పటేల్ పట్వారిగారితో ఈ నేరము విషయమై నేనేమియు తెల్పలేదు, నాకు కరీంనగరము పోలీసువచ్చినసందర్భమున మా గ్రామ పోలీసు పరిస్థితులను గురించి అడిగి అక్కడ సాధారణదృష్టి కలదని నోటుచేసుకొంటిని. ప్రతిశ్రీబర్‌పై మారమాస్య దృష్టియుండును: జప్తు చేయబడినపత్రికలో ఓ. పోస్టుకార్డు ఉండెను- అదిఎవరో ఇతరులపేరునది- రామగోపాల్ రావుద్వారాఅతనికి వెయనట్లు నూచన కలదు- అకార్డుమజప్తు చేసుకొనలేదు-అపత్రిక రామగోపాల్ రావునుపంపినదిలేక ఇతరులకుపంపినది నేను సాక్ష్యమువల్ల గ్రహించలేను- త్రైబర్ ఆంధ్రకేసరి, పత్రికలుచాలాకలవు- నేనుజప్తు చేసిన పత్రికను గురించి నరహరితో విచారించలేదు- ఆసమయమునను, బొప్పులు వెంకటనరసింహరామచంద్రగారలు అచ్చట నే ఒకటి రెండు మూరల దూరములో ఉండిరి-

గులాందస్తగిర్ అను పంచుఇట్లు చెప్పెను:- "ఆంధ్రకేసరి పత్రికనుండి ఒకపోస్టుకార్డు గూడ దొరికెను- అదిరామగోపాల్ రావు పేరగలదికాదు- ఆకార్డు చిరునామా రామగోపాల్ రావుద్వారా కలదో లేదో నాకు జ్ఞాపకములేదు. బందేఅలీ ఇంటి నివిచరిని ఇళులవని చెప్పెను- అప్పుడు వెళ్ళినప్పుడు అందరుపంచాయితు బందేఅలీ, అమీన్ గారు అచ్చట నేయుండిరి- బందేఅలీగారు మొదటి మంచిచివరవరకు మామను సోదాలోనిమగ్నులైరి పంచునామాపై బందేఅలీ సంతకము చేసినాడు..."

కొయ్యడ పటిన్పెక్టర్ను ఖర్షంలీగారు ఇట్లు చెప్పెను:- "సైట్ బల్దియపై రహస్యదృష్టి యుంచబడినది- ... [illegible]

... [illegible]

అలంపూరు వార్తలు

(ఓ-వి)

ఈ తాలూకాలో గతసంవత్సరం ఇందు వింమునంపూర్ణము గాపంటలులేక తొందరపడిరి, ఈసంవత్సరంవర్షాలుసకాలంలో కురిసినవి.అన్ని గ్రామాలలో పంటలు బాగాఉన్నవి. తహసిల్దారు గారు గ్రామాలలో పర్యటనచేయుచున్నారు- ఈ తాలూకాలో చాలాగ్రామాలలోని రైతులు యుద్ధానికిగాను నెల వంతాలిచ్చుచున్నారు-

కరువుల్లో కలరా ప్రారంభమైనందున దానివలనటియున్న అలంపూరు తాలూకాలోకూడా ప్రారంభమైనది- ఇటీవల పాడుఅను గ్రామంలో ౩-రామందికలరాచల్ల చనిపోయినారు- జిల్లా పురంలో ఇద్దరికి తగిలింది- అయితే ఈకలరాకు చికిత్సమాత్రం గ్రామజనులుచేయుటలేదు- అలంపూరుకుఇటీవలపాటి పటేలు గారి బంధువోయి చెప్పితెచ్చినట్లు-అచెప్పునైన మైలమ్మ, పవారమ్మ,మున్నగుదేవతలు నవారియు ఇటీవలపాటికి వెంచ్చేసి వారని ఒక మాదిగవానికి శివమెత్తి చెప్పించి గ్రామస్తులు పై దేవతలను శాంతిపరచుటకై దున్నపోతులను మేకలను బలియిచ్చేదానికి మొక్కుకొన్నారు-అటుతర్వాత ఒక డాక్టరు ఆ గ్రామానికి వెళ్ళినాడని తెలిసింది-ఆ గ్రామంలో కొండుమాసాంక్రిందట ఒక స్త్రీ బావిలో పడిచచ్చింది- అ నాటినుండి నీరంతా పచ్చగామారి దుర్వాసనతో నిండియున్నది-ఊరికంతా ఒకే బావి-అది పాతాళలోకంలో ఉంది-అందు ఉప్పునీరే దొరకును-అంతేఈ గ్రామంలో ఎవరి పప్పులు గా ఉడుకదన్నమాట- ఏండ్లతరబడి ఈ గ్రామం నాకు తమ కొరకేరబావి కావలెనని ప్రభుత్వంతో మొరపెట్టుకొనుచున్నారు- ... [illegible] ... దానికొరకు పనిలేకుండానే ఉన్నారు-

తాలూకాప్రధానస్థలమగు అలంపూరులో నే కలరా ఉండినది- అచ్చటిప్రజలు సహారమ్మకు మొక్కి-కొనికలరా నుండి రక్షణచేసుకొన్నారు. అందు వలనోటులో ఉండే డాక్టరుగారిదగ్గర మాటపోయిరి-ఆలంపూరులో ౨౦ దినాలపాటు కలరా ఉండి తర్వాతకుంచిపోయినది- ఇప్పుడు ప్రక్క సంస్థానమగు కొల్లాపురంలో వ్యాపించి అక్కడినుండి ఈపట్టికి కలరావగ్రహించింది,

ఆర్యసమాజప్రచారము

(ఓ-వి) పులిమామిడి

శ్రీ మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు గారు ఈల సాధకుల్గనారు మంగళవారము సామంత్రము బస్సులో మహబూబునగరంజిల్లా మఖ్తల్ తాలూకా పులిమామిడికి వచ్చిరి. బుధ,గురు, శుక్రవారములలో ఆర్యసమాజసిద్ధాంతములను గురించియు ధర్మస్వరూపమును గురించియు ఉపన్యసించిరి- ప్రతిరోజు మూడునాలుగువందల జనమువచ్చి ఉపన్యాసాలను వినిరి-శనివారము లో రివర్ణము వల్లవారు గ్రామములో నేయుండి సోమవారము యడి వెళ్ళిగ్రామానికి ఆర్యసమాజ కార్యకర్తల తోకలిసి వెళ్లిపోయిరి-

అక్రా పుబల్దా బోగాతు జిల్లా ఆంధ్రజన సంఘము కార్యకారిణీసభా సమావేశము

౨౫-౧౦-౪౧ఫ-వాడు పైసంఘము సమావేశమై ఈక్రిందితీర్మానములను చేసినది:—

రాజకీయ ఖైదీగానుండి ప్రజానాయకుడగు శ్రీ టేకాయిగారి అకాలమరణమునకు ఈకమిటీవారు తమహార్దికమైన సానుభూతిని తెలుపుచున్నారు.

బ్రిటిషుఇండియాలో రాజకీయనిర్బంధితులు విడుదలచేయబడినను మన రాష్ట్రమునందున్న రాజకీయనిర్బంధితులింకను విడుదలగావింపబడనందుకు ఈకమిటీవారు ఆశ్చర్యమును ప్రకటించుచు వెంటనేవారిని విడుదల చేయుటకై ప్రభుత్వమువారిని కోరుచున్నారు-

విశ్వాంధ్ర మహాసభలకు శ్రీ ఈమునుగంటి రాఘవేంద్రరావుగారు అధ్యక్షులైనందుకు ఈకమిటీవారు తమహార్దికమైన సంతోషమును ప్రకటించుచున్నారు-

సుమారు గతపదిసంవత్సరములనుంచి పంటలులేక రైతులుపన్నులు చెల్లింపజాలకున్న క్లిష్టపరిస్థితులలో గతసంవత్సరము బోగాతు జిల్లాలో ... [illegible]

... [illegible]

చిన్నజానంపేట మాదుగుల మొర

(ఓ-వి-) చిన్నజానంపేట, ౨౪-౧౦-౪౧ఫ.

పై గ్రామము నవపరిస జిల్లాలో చేరినది- ఈ గ్రామములో నివసించు మాదిగవారలు యేలాటి ప్రతిఫలము లేకుండ వెట్టిచేయుటకు ఒప్పుకొనక వెట్టిచేయుటకుగాను యేదైనమామూలైన, లేక జీతములైనయేర్పాటు చేయవలెననియు తెలియజేసి గ్రామాధికారులకు వెట్టితీసికొనకుండ అజ్ఞయివ్వవలెననియు తాలూకుదారు గారికిని, తహసీల్ దారుగారికిని ౧౩౪౧ఫ-లో దరఖాస్తుల మూలమున విజ్ఞప్తులు పంపుకొనినట్లు తెలిసినది-

కాలమానము

ఈ గ్రామంలో వ్యాగరికార్తిలో వర్షమువడుటవలన పునాసపంటలు సమృద్ధిగా పండినవి-ఇత్తరు పునాసలు బాగుగానున్నవి- కానిచెరువులలో యేమాత్రమునీరులేదు- రైతులు వరిఅలుకుటకుగాను వర్షము పడుటకు ఆశించుచున్నారు- పునాసలను పైవానుగ్రహమువల్ల యేలాటిప్రమాదములేదు-

పాఠశాల కావలెను

మహబూబునగరము జిల్లాలో చేరిన లాయుఖు అలీఖాన్ జాగీరులోని కమాలీపురంగ్రామం జనసంఖ్యకలిగి పదమూండువందలను- కానిపిల్లలవిద్యాభివృద్ధికై ఒక పాఠశాలయైనను జాగీరుదారు పుంచిపెట్టుటచేయలేదు-కవున జాగీరుదారు గారు పిల్లలపై దయగలిగి విద్యాభివృద్ధికై ఒక పాఠశాల నేర్పరచెదరని కోరుచున్నారు.

విక్టోరియా గ్రంథాలయ వార్షికోత్సవము

(ఓ-వి-) ౨౧-౩-౧౫౯-౨

ఇచ్చట రెండుసంవత్సరముల క్రిందట శ్రీ రాజేశ్వరాంధ్ర గ్రంథాలయమనే పేరుగల ఒక పుస్తకభాండాగారము నిర్మింపబడియున్నది- ప్రారంభోత్సవము ప్రథమవార్షికోత్సవము సక్రమముగా జరిగినవి- కాని సంవత్సరము గడచినను ద్వితీయవార్షికోత్సవము జరుపబడలేదు- కారణమేమో తెలియదు- ఈగ్రంథాలయమునకు చందాదారులు చాలకలరు-

ప్రకటన.

బుక్సెల్లర్లకు, మరియు ప్రింటర్లకు-

మంచి అవకాశము:

మాచేగుణించబడిన పంచాంగములు మున్నగునవి గత ౨ సంవత్సరములనుండి ప్రసిద్ధిబొంది వేలప్రతులు విక్రయింపబడుచున్నవి- ఇప్పుడుమావద్దశక: ౧౮౬౪ సుభాను సం॥ శక: ౧౮౬౫ తారణ సం॥ బుక్కుసైజుపంచాంగములు మరియు పాకెటుఘంటలపంచాంగములు ౧౯౪౩ సంవత్సర డైరీకిఉపయోగపడుగంటలపంచాంగము ౧౯౪౩ సం॥ క్యాలండర్లు మున్నగునవన్నియు మావద్ద గుణించబడి సిద్ధముగనున్నవి- అచ్చువేయించుకొని ప్రకటించుకొను ప్రకాశకులకు పైప్రతులు ఉచితముగ నొసగబడును- వివరములకు వ్రాయుడు-

విలాసము-

భో॥ వేంకటరాజేశ్వర జ్యోషి-

శంకరంపేట- వయా జోగిపేట

నైజాం

ప్రకటన

ఇందుమూలముగా అందరికి తెలియజేయుట యేమనగా, మెదకుజిల్లా కల్వకుర్తి తాలూకా శివానగర్ వాస్తవ్యుడగు మల్లయ్య అను దర్జీపనిచేయు తెలుగువానిని, మాపేరుతో అనగా మాపెరావు మల్లయ్య వ సారమల్లయ్య అనుపేరుతో మాబాధ్యతపై తానుదేను వ్యవహారములు జరుపుచు చాలమందికి ద్రోహము చేయుచున్నట్లు తెలియుచున్నది. సదరు చెప్పిన మల్లయ్యతో మాకుగాని మా వ్యవహారమునకుగాని ఏమియు సంబంధము లేదు. ఇదివరకుగాని యికముందుగాని అతను మోసముతో మాపేరునచేసిన వ్యవహారములతో మాకేమియు బాధ్యతలేదు. ఎవరైనను అతనితో వ్యవహారమునుచేసినచో వారి స్వంత బాధ్యతపైన చేయుదురుగాక.

ఇట్లు

శివానగర్ } మాపెరావు మల్లయ్య,

మెదకుజిల్లా } సార మల్లయ్య.

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర ఆషాఢ బ॥ ౧౦ గురువారము

మైసూరులోని అభివృద్ధి

మైసూరు సంస్థానమునకు యీసంవత్సరం ౩ంచుమించు ౪కోట్ల ఆదాయమున్నూ అంతేవ్యయమున్నూ అగుచున్నది. హైదరాబాదు సంస్థానమునకు అంతకెంతయో అధికాదాయమున్నది. మైసూరులో విద్యావ్యాపకము నూటికి ౧౨ వరకున్నది. మనరాష్ట్రములో అందులో సగమున్నది. మైసూరు సంస్థానములో విద్యపై ఈసంవత్సరము ౬౮లక్షల ౬౫ వేల రూపాయిలు వ్యయము చేయుటకు ప్రత్యేకించియున్నారు. అనగా నూరు రూపాయిలలో ౧౩ రూపాయిలవరకు విద్యపై వ్యయము చేయుచున్నారు. మనము నూటికి ౧౦ రూపాయిలవరకు వ్యయముచేయుచున్నాము ఎవరెంతవ్యయముచేసినారనే మొత్తము ౬౬౦కిపైగా ఉండేసంస్థానాలన్నింటిలో తిరువాన్కూరు, కొచ్చిన్‌సంస్థానాలు తప్పితే తక్కినసంస్థానాలన్నియువిద్యావ్యాపకంలో ఏమిన్నిప్రశంసనీయముగ శ్రద్ధవహించలేదని చెప్పవలెను. మేమిన్ని లక్షలువిద్యకుమాత్రమే ఉదారంగాఖర్చుచేసినాము. ఇన్నిలక్షలు, ఇన్నికోట్లుపెట్టి విద్యాభవనాలు కట్టినాము, దేశీభాషలలో విద్యాపీఠాలు ఏర్పాటుచేసినాము, ప్రాథమికవిద్య ఉచితంగానే చెప్పించుచున్నాము. ఇంకా ఎన్నెన్నో సౌకర్యాలు చేసినాము, చేయుచున్నాము, చేయనున్నాము అని ఎన్ని శ్రీరంగనీతులు చెప్పినాసరే మనము ఫలితాలనే గమనింతుము. ఆ ఫలితాలనుచూచిన విద్యావ్యాప్తి ఏమిన్ని తృప్తికరంగాలేదు. మొత్తముబ్రిటిషుఇండియాలోనే విద్యావ్యాప్తి నూటికి ౧౪ వరకేయున్నది. సహజంగా దేశీసంస్థానాలు బ్రిటిషుఇండియాకన్న చాలా వెనుకబడేవట్టివను ప్రఖ్యాతిని వహించినట్టివి. మైసూరు సంస్థానంవారు కూడా చాలా స్వీయప్రచారం చేసుకొన్నను వారి సంస్థానములోనివిద్యావ్యాపకం హెచ్చుకొనునట్లుగాలేదు. నిజముగా దేశీసంస్థానాల ప్రభువులు తలుచుకొంటే ౧౦ ఏండ్లకాలములోపల తమతమరాష్ట్రాలలో నూటికి ౯౦ మంది విద్యావంతులగునట్లు చేయగలరని పూనిచెప్పుచున్నాము. దేశీప్రభువులకు ఈవిషయములో శ్రద్ధలేనందున జాగరిపట్టినది. తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాలలో స్త్రీవిద్యయే నూటికి ౩౦ మరియు ౪౦ వరకు వ్యాప్తినొందియుండి చూచినట్లైన మేమిచ్చిన అభిప్రాయము అతిశయోక్తితో కూడినట్టిది కాదు.

మైసూరుసంస్థానములో కన్నడులతర్వాత ఆంధ్రులది సంఖ్యనుబట్టి రెండవస్థానము. కాని ముసల్మానులకును, తుదకు అత్యల్పసంఖ్యలోనున్న తావవారికిని ఉన్నసౌకర్యాలు ఆంధ్రులకులేవు. ఆంధ్రులు ౧౦ లక్షలవరకున్నను, రెండుజిల్లాలలో వీరే ప్రధానసంఖ్యాకులై యున్నను వీరి బాలబాలికలకు ప్రాథమికవిద్యయైనా ఆంధ్రమందు చెప్పించుఏర్పాట్లు మైసూరుదర్బారువారు చేయలేదు. అయితే ఇదిదర్బారు వారి పొరపాటుగా కనబడదు. ఇదినోరువచ్చిన మైసూరాంధ్రులపొరపాటనియే మాఅభిప్రాయము.

మైసూరులో పంచాయతీపద్ధతి బాగాసాగింపబడుచున్నది. ఇప్పుడా సంస్థానంలో ౧౨౦౦కి పంచాయతీలున్నవి. ఈ లెక్కచొప్పున ప్రతిగ్రామమునకుకూడా ఒక పంచాయతీసభకలదు. మనరాష్ట్రములో ఇకముందుచాలాపెద్దగ్రామాలకు మాత్రమే పంచాయతీసభ ఏర్పాటు చేయుదురు. ఏర్పాటుచేసినను అవియేమియు పనిచేయజాలవు. అందులోనునరానరి సగంసగం మతపాక్షికవర్గాలకు తావు ఉండితీరవలెను. మరివారి అధికారాలు ఇంచుమించుసున్న. మైసూరులో కూడా పంచాయతీ సభలుచేసే ఘనకార్యాలు చాలాతక్కువనే. వారుగ్రామపారిశుద్ధ్యము, బావులుత్రవ్వించుట, గ్రామములలోరోగులకు దేశీయవైద్య చికిత్స చేయించుట, రోడ్డుల మరమ్మతులు చేయుంచుట, అప్పుడప్పుడుసభలుచేయుట ఇవివారు చేసేపని. ఏమిన్ని లేనిదానికంటే ఏదో పేరుకైనా ఉన్నదికదా అని తృప్తిపడి తేపడవచ్చును. నిజముగాపంచాయతీలద్వారా సంస్థానాలలోచాలాఅభివృద్ధి కలిగించవచ్చును. బ్రిటిషువారి కోర్టులు ఏర్పడినతర్వాత దేశమందు వ్యాజ్యాలప్రవ్యసనము, వ్యవహారాల అభివృద్ధియెక్కువైపోయినది. సివిలు కేసులలో మునిసిఫ్ అధికారాలన్నియు పంచాయితీలకిచ్చి మునిసిఫులను సెలవిప్పించితీసివేస్తేచాలా బాగాఉండును. క్రిమినల్ కేసులలో కూడా చిల్లరకేసులన్నియు పంచాయితీలకప్పజెప్పవలెను. గ్రామవిద్యయు పంచాయతీవశముచేసిప్రతిగ్రామములో నిర్బంధోచితవిద్యను ఏర్పాటు చేయవలెను. మైసూరులోవిద్యపన్ను అనుపేరుతో రూపాయికిమూడుపైసల ప్రకారమువన్నులలో ఎక్కువగా వసూలుచేయుచున్నారు. ఆవిధముగా వసూలుచేసినప్పుడు నిర్బంధోచితవిద్యను చెప్పించవలసి యుండెను. ఆవిధముగాచేయలేదు. పంచాయతీల పద్ధతియే యెన్నటికైనా మనదేశానికంతటికినిముక్తి కలిగించునట్టిది. దానిప్రాముఖ్యతను గమనించక పైఉపచారాలెన్ని చేసినను ఫలితమేమియు కానరాకుండా ఉండును.

నిరాకరించిన సభాధ్యక్షుల ప్రకటన

హనుమకొండ ౩౧-౭-౪౨.

ని. రా. ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీయుత మా. రామకోటీశ్వరరావుగారు ఈక్రింది ప్రకటన చేసినారు:—

ధర్మవరం మహాసభలో అంగీకరింపబడిన కార్యాంగసంస్కరణము తీర్మానముయొక్క ఆ దరఖాస్తులో వివరింపబడిన నాలుగుసవరణలను అంగీకరించిననే గాని స్థాయీసంఘమువారు [illegible] తీర్మానమునుగురించి పునరాలోచించుటకవకాశముండదు. కావున ఈ శేద్వారి ప్రాయము అటులనె మహాసభయొక్క ఉద్యమ కార్య క్రమమును [illegible] ప్రస్తుతమున కాలము ఉండదు. విషయమును మరియు ప్రస్తుతదేశీయ అంతర్జాతీయమున్న కరస్థితులను దృష్టియందుంచుకొని [illegible] సంగీనవకాశము [illegible] నవరంజి [illegible] యొక్క ప్రాముఖ్యతను గ్రహించి [illegible] ఆ కలిగించనీయుడు.

కార్యకారిణీ సభయొక్క నియామకమును [illegible] వహించబడిన రెండుపక్షములవారి ద్వారా కృషిముందుంచుకొని కార్యకారిణీ వారి ప్రాయము [illegible] నిర్ణయించి [illegible] నేను [illegible] సభ్యులుగా నియమించియున్నాను. [illegible] కార్యకారిణీసభలో వారి యుక్తిమా [illegible] ప్రకటన తెలిపినారు. [illegible] సభ్యులను ప్రకటించిన [illegible] మహాసభయొక్క అధ్యక్షుడగు [illegible] ధర్మాధ్యక్షుడుగాను ఉండుటకు అంగీకరించుచు నీ ప్రకటన నియమించిన [illegible] రెండు పక్షములవారును ప్రస్తుత ఆంధ్రమహాసభయొక్క కార్యకర్తలుగా నుండునట్లు [illegible] వారి వారి ప్రయత్నములు కొనసాగించెదరని నమ్ముచున్నాను. అంతవరకు ఆంధ్రమహాసభయొక్క కార్యక్రమము [illegible] కార్యకర్తలు కార్యకారిణీసభలో [illegible] నమ్ముచున్నాను. [illegible]

ఇట్లు

మా. రామకోటీశ్వరరావు

స్థానిక వార్తలు

ఏ. ఆర్. పీ. వార్డనులు హైదరాబాదు నగరములో జనసంఖ్యయున్న గుమిగూడాలు తెలుసుకొను [illegible] ప్రభుత్వమువారు ఆజ్ఞాపించినారు.

... ...

గోధుమలు హైదరాబాదునగరములో ఇంక సహకార్యాలయాలు ఏర్పాటుచేసిన 3. [illegible] [illegible] రూపాయికి గోధుమలు అమ్మబడును. గోధుమలు [illegible] అమ్మబడును.

... ...

[illegible] పనిచేయుచున్న [illegible] రావుగారు [illegible] సెలవులో [illegible] విరమించుచున్నారు.

... ...

డాక్టర్ [illegible] గారు [illegible] విద్యాపీఠపు ప్రొఫెసరుగా [illegible] నియమింపబడినారని తెలియవచ్చుచున్నది.

... ...

[illegible] హైదరాబాదు సెంట్రల్ జైలులో నిర్బంధితులైయున్నారు. వారి ఆరోగ్యము [illegible] తెలియవచ్చుచున్నది

... ...

నాలుగుహిందీగ్రంథాలు [illegible] రాష్ట్రములో నిషేధింపబడినవి.

... ...

[illegible] నిజాం [illegible] శ్రీ [illegible] హైదరాబాదు [illegible] చేసినారు.

... ...

[illegible] ధరలకంటే యెక్కువధరలకు అమ్మరాదని ప్రభుత్వమువారు శాసించినారు.

[illegible]	[illegible]	౫-౧౩-౦
[illegible]	,,	౫-౧౪-౦
,,	౧ [illegible]	౧-౮-౦
[illegible]	[illegible]	౦-౪-౬

పైధరలకన్న ఎక్కువధరలకు అమ్మినవారికి ౩౬౦ [illegible] జుర్మానాయున్ను విధింపబడును.

... ...

నిజాం రాష్ట్ర [illegible] సంఘ అధ్యక్షులగు శ్రీ [illegible] సిద్ధిఅంబర్ బజారులో [illegible] సాధారణ [illegible] సందర్భ [illegible] ౧౦ [illegible] కు మరణించిరి.

... ...

[illegible]

అంగీకరింపబడిన రాజ్యాంగసంస్కరణ తీర్మానము [illegible] అమలు [illegible] ప్రభుత్వమువారంగీకరించుచో [illegible] పునరాలోచించుట [illegible] రెండవభాగమునకు [illegible] ప్రభుత్వమువారు [illegible] అంగీకరించు [illegible] ఆంధ్రమహాసభ [illegible] కావున [illegible] అంతర్జాతీయపరిస్థితులను మనరాష్ట్రముయొక్క పరిస్థితులను [illegible] ఆంధ్రమహాసభయొక్క కార్యక్రమము [illegible] కార్యక్రమము [illegible]

విజ్ఞానవర్ధని.

● [illegible]

[illegible]:—

"[illegible] ప్రభుత్వంలో [illegible] శ్రీ [illegible] [illegible] కనుక్కొన్నారు [illegible] శ్రీ [illegible] సౌమ్య [illegible] .... [illegible] శ్రీ [illegible]

● గిన్నెడునీటికి రూపాయి

[illegible] మహారాష్ట్ర [illegible] రూపాయి [illegible] చాలామంది చచ్చినారు.

[illegible] శ్రీ [illegible] నిజాం [illegible] శ్రీ [illegible] నిజమైంది.

● ప్రాచీన గ్రంథాలయం

[illegible] గ్రంథాలయాన్ని [illegible] గ్రంథాల [illegible] గ్రంథాల [illegible]

"[illegible]" అను [illegible] హైదరాబాదురాష్ట్రములో నిషేధింపబడిన [illegible] అసిద్ధపడినది. [illegible] ఉత్తరువు లవచ్చినది.

... ...

[illegible] 3 ఆగస్టులో [illegible] హైదరాబాదునకు వచ్చిరి.

... ...

[illegible] రెండవ [illegible] పరీక్ష [illegible] జరుగును.

(న్యూ-డి.-)

[illegible] జిల్లాలో [illegible] శ్రీ [illegible] ప్రభుత్వమువారు [illegible] తెలియుచున్నది.

[illegible] హైదరాబాదు సెంట్రల్ జైలులో [illegible] శ్రీ [illegible] ఎల్లారెడ్డిగారిని [illegible] విరమించుచున్నది.

... ...

[illegible] గారికోటు ౩౦ ఆగస్టు [illegible] కర్నల్ [illegible] గారు [illegible] అధికారులను మరియు ప్రధాన మంత్రిగారితో కూడకలిసి మాట్లాడిరి.

... ...

[illegible] హైదరాబాదులో గోధుమలు [illegible] [illegible] మరియు [illegible]

... ...

హైదరాబాదు ఫెలోషిప్ (Fellowship) [illegible] రెడ్డి [illegible] గులాం [illegible] "[illegible] మరియుపరిపాలనము" అనువానిపై మాట్లాడిరి.

... ...

[illegible] రెండుమూడురోజులలో [illegible].

... ...

శ్రీమతి [illegible] గారికి [illegible] ఇప్పుడు [illegible] పాల్గొనుటకై [illegible] నిరాకరించినారు.

... ...

నిజాం ప్రభుత్వములో [illegible] ఏర్పడియున్నది. దానికై [illegible] మిర్జా [illegible] గారిని [illegible] నియోగించిరి.

... ...

[illegible] నెలకొల్పబడిన [illegible] గోవిందులాల్ [illegible] సత్యమహమ్మదు [illegible] విచారణజరుగును.

... ...

గోధుమల నిలువ

హైదరాబాదు ప్రభుత్వమువారిట్లు శాసించుచున్నారు.

రాష్ట్రములో గోధుమలనిలువ [illegible] గోధుమల [illegible] వర్తకులకు [illegible] సెప్టెంబరు [illegible] విధింపబడును.

[illegible] శ్రీ [illegible] రంగయ్య [illegible] (౩౭-౧౨-౫౧-) [illegible]

... ...

[illegible] సివిల్ [illegible] గారి [illegible] యున్నది.

బెదరింపులు కాం(గెసును మార్చజాలవు

(బిటను, అమెరికాలలోని ఆగ్రహములకు మహాత్ముని సమాధానము

"హారిజన్" పత్రికలో గాంధిమహాత్ముడీక్రింది వ్యాసమును వ్రాసినారు: —

"సమిష్టిచర్యను సాగించదలచిన కార్యవర్గసమితి చేసినతీర్మానముమీద (బిటనులోను అమెరికాలోను చెలరేగిన కోపా(గహములు దానివల్ల కాం(గెసుమీద కర్తవ్యముగానో వాచ్యముగానో చేయబడిన బెదరింపులుగాని కాం(గెసును తనకర్తవ్యము నుండి జరుపజాలవు- ఇంతకాలము కాం(గెసుకు ప్రతిఘటనను దానిసహచురుయొక్క నాలుగో ఉపకరించినవి- ఈసారిదైనను ఇంకొకవిధంగా జరుగదు-"

బహుశా ముందుచేయబోవు దండప్రయత్నము నకు ఇప్పుడు అమెరికాలోను (బిటనులోను చెలరేగుచున్న కారిత్రపు ఇతరోలిసూచనలు కావచ్చును, కాని ఈదండమార్గమువలె ప్రజలు...

బొంబాయిలో మహాత్మునికి స్వాగతము

హైద్రాబాదుబజారుధరలు

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

హైద్రాబాదు బి. జి. మరియు సికింద్రాబాదు స్టేషనులనుండి బల్హార్ షా ద్వారా జి- ఐ- పి- రైల్వేలోని స్టేషనులకు ఇవ్వబడు కంజెస్సు మూడవ మరియు ఇంటర్ క్లాసుటిక్కెట్లును జి- ఐ- పి- రైల్వేలోని స్టేషనులలోని బల్హార్ షా ద్వారా హైద్రాబాదు బి- జి- మరియు సికింద్రాబాదు స్టేషనులకు ఇవ్వబడు కంజెస్సు ఇటర్మీడియేటు మరియు మూడవతరగతి టిక్కెట్లు ఇచ్చుటకు ౩౧ జులై ౧౯౪౨ వరకు ఉన్న కాలపరిమితి ౩౦ జులై ౧౯౪౩ వరకు పెంచబడినది-

చీఫ్ కమర్షియల్
మేనేజర్

ఈసారి సత్యాగ్రహము శీఘ్రఫలదము

రౌండ్ టేబిల్ సమావేశములు వంచకములు

పండిత జవహర్లాల్ నెహ్రూగారి అభిప్రాయములు

జూలై ౨౯వ తేది అలహాబాదులో ర్యాలి పి. యస్. నెహ్రూగారి అధ్యక్షతన జరిగిన ప్రతికా విలేఖరుల సమావేశములో, రౌండు టేబిలు కాన్ఫరెన్సు విషయమై సర్ తేజ్ బహాదూర్ సప్రూగారు గావించిన సూచనను గురించి పండిత నెహ్రూగారు, "ఇంతకు భారతదేశ స్వాతంత్ర్యమును బ్రిటను గుర్తించినగాని రౌండు టేబిలు సమావేశములు జరిపి చర్చలు సాగించుటవల్ల ప్రయోజనము లేదు, అన్ని పార్టీలకు లిబరలు బ్రిటిషు ప్రభుత్వమునకు విజ్ఞప్తుల రూపమున తీర్మానములను పంపు రౌండు టేబిలు సమావేశములిదివరలో సంపూర్ణముగా విఫలమైనవి. ప్రతిసారియు అవి భారతీయులను వంచించుటకే ఉపకరించెను. అధికారము ఒకరొక్కరి వద్దనున్నంతవరకు ఆలోచనలవలన ప్రయోజనము లేదని ప్రార్థించుపద్ధతి యేమాత్రము న్యాయము కాదు అని చెప్పిరి.

బ్రిటనుతో భారతదేశమునకు యేర్పడిన వివాదమును పరిష్కరించుటకు చైనా అమెరికాలు మధ్యవర్తిత్వమును పూనుకొనుటకు కాంగ్రెసువారి కిష్టమేనా అని ఒకరు ప్రశ్నించగా, బ్రిటిషు భారతదేశపు స్వాతంత్ర్యము నంగీకరించి ఒప్పుకొనినట్లును, బ్రిటను భారతదేశముతో పరిపాలక దేశము గాగాక మిత్రదేశముగా వ్యవహరించునట్లును చేయగలిగిన పక్షమున ఆట్టి మధ్యవర్తిత్వము కాంగ్రెసువారికిష్టమే యగునని నెహ్రూగారు బదులుచెప్పిరి.

కాంగ్రెసు వారి సత్యాగ్రహోద్యమము పట్ల ముస్లింలీగు హిందు మహాసభ నిష్పక్షపాతులలో అసంతృప్తి కలదని చెప్పరా, వారి అభిప్రాయ ప్రకటనకు మీరేమి సమాధానమిచ్చెదరని ఒకరడుగగా ఇందుకు నెహ్రూగారు "వారి అభిప్రాయములు ఎట్టివి అయినను వానికి మనము గౌరవమునిచ్చుకొందుము, కాని అభిప్రాయములకు తేడా ఉన్నంత మాత్రమున ప్రయత్నము మానగరాదు. భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించవలెనను విషయమున కాంగ్రెసుకు వారికి ఎట్టి భేదాభిప్రాయము లేదు. భారతదేశ స్వాతంత్ర్యమును బ్రిటను అంగీకరించినచో యుద్ధకాలమున పనిచేయుటకు తాత్కాలిక జాతీయ ప్రభుత్వము నేర్పాటుచేయవచ్చును. దానిలో కాంగ్రెసు ముస్లింలీగు ఇతర ముఖ్యమైన పెద్ద పార్టీలకు ప్రతినిధులుండుట కాంగ్రెసుకు యిష్టమే.

స్వాతంత్ర్యము విషయమున మాత్రము రాయబారములు పనికిరావు. భారతదేశము స్వతంత్రదేశమని బ్రిటిషు ప్రభుత్వము వెంటనే ఒప్పుకొనితీరవలెను తదనంతరము మిగిలిన అంశములను గురించి భారతదేశములోని రాజకీయ పక్షములు సంప్రతింపులు ప్రారంభింపవచ్చును."

నెహ్రూగారు సుమారు రెండు గంటలసేపు ఉపన్యసించుచు కాంగ్రెసు కోరికను ఈక్రింది రీతిగా వివరీకరించిరి:-

"తన జాతికి గొప్పతనము తెచ్చుటకై ఇతర జాతులను అణగద్రొక్కి సామ్రాజ్యము స్థాపించవలెనను జర్మనీ ఇటలీల దౌర్జన్యపూరిత జాతీయ భావమునకును స్వాతంత్ర్యము లేక అల్లాడుచు దానిని సంపాదించుటకు గాను పాటుపడు భారతదేశపు జాతీయ భావమునకును కావలసినంత భేదమున్నది, భారత దేశపు జాతీయ భావమునకు స్వాతంత్ర్య వాంఛయు విదేశపరిపాలనను తొలగించుటయు ముఖ్యము గుణలక్షణములు. ఇండియా నుండి బ్రిటిషు పరిపాలకులు వదలిపోవలెనని కాంగ్రెసు చెప్పుచున్న మాటను చాలమంది అర్థము చేసికొనక అపార్థము కల్పించిరి స్వాతంత్ర్యము కోరుటలో నే బ్రిటిషువారి దేశములో ఏర్పరచిన ప్రభుత్వముతో లంకిపోవలెనను అర్థమిమిడి యున్నది. కనుక ఇందులో ఆశ్చర్యము కారణమేమియు లేదు.

బ్రిటను రష్యా చైనాలకు సంభవించిన అపదను భారతదేశము స్వలాభముకొరకు వినియోగించుకొనవలయునని కాంగ్రెసు చెప్పలేదు. అక్షరాజ్య దేశముల విజయమును కాంక్షించుటలేదు. జపానువారి సంరంభమును అపి చైనాకు సహాయము చేసి ప్రపంచములో స్వాతంత్ర్య ప్రజాస్వామిక సూత్రములను సుప్రతిష్ఠితము చేయవలెనన్నదే కాంగ్రెసు సంకల్పము. చైనాలో చైనావారి యోగ్యతను పేర్కొని యుద్ధములో ఉత్సాహపూరితముగా పాల్గొనుచున్నది. ఇండియాలో నూ అవిధముగా అక్షరాజ్యములను ప్రతిఘటించు నిశ్చయము వ్యాప్తి పొందినచో చైనాకు ఇండియా వల్ల పరిపూర్ణమైన సహాయము లభించును. శత్రువు నెదుర్కొనుటకు ఇండియా ప్రభుత్వము చేయుచున్న సన్నాహములేమీ అందుకు చాలవు. అక్షరాజ్యదేశముల నంరంభము నెదుర్కొనవలెనన్న భారత జాతియందంతట వ్యాప్తి పొందించుటకు కాంగ్రెసు సంకల్పించుచున్నది. బ్రిటను యుద్ధ స్థితిలో చిక్కుపడియున్న సమయమున స్వాతంత్ర్యమును రాబట్టుటకు ప్రయత్నము సాగించవలెనని కోరక, ప్రస్తుతము ఏర్పడిన యుద్ధసమస్యను గురించియే కాంగ్రెసు ఆలోచించుచున్నది. ఇప్పుడు కాంగ్రెసు ఏమియు చేయకుండ ఊరకొన్న బ్రిటిషు ప్రభుత్వముపట్ల ప్రజలలో గల ప్రతికూల భావమును అట్లే యుండనిచ్చినచో ప్రతిఘటనశక్తి క్షీణించి జపానువారిని ఎదిరించుటకు కూడ దేశము శక్తి లేకుండపోవును. అవి నమునగనుగకుండ జాగ్రత్తపడుటయే ధర్మము ఏమయితే అది అయినదని ధైర్యముగా కార్యరంగమునకు దూకుటకు నిశ్చయించితిమి.

ఈసారి సత్యాగ్రహోద్యమము ఎక్కువకాలముపట్టదు. త్వరలోనే ఫలితము తెలియును. ఎంతత్వరలో, ఆ ప్రశ్నకు సమాధానము భారతీయుల మానసిక ప్రవృత్తిపై ఆధారపడి యున్నది. మనదిఅ యుద్ధబలము కాదు. కోట్ల కొలదిమంది భారతీయులు యెంతఉత్సాహముతో ఈ ఉద్యమములో పాల్గొందురో దానినిబట్టి చాలావరకు సర్వము ఆధారపడి యున్నది. ప్రభుత్వము వారు నైతికాచర్యలతో ఉద్యమము తీవ్రమగుటకు అవకాశమిత్తురు.

ఈ ఉద్యమము ఎట్టిక్రమమును అనుసరించునో మహాత్ముడు 'హరిజన్' పత్రికలో వివరించియున్నారు. అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశము జరిగిన గంటలోనే ఉద్యమము యొక్క మొదటి దశ ప్రారంభమగును. ప్రభుత్వము వారు తీవ్రముగా వ్యవహరించినచో అది "వెంటనే తీవ్రరూపము వహింపదు."

'ఒకతాంత్రికుని మాయ'

ఒక విలేఖరుని వ్రాతవల్ల యీక్రింది సంగతి తెలియుచున్నది.

జూలై నెలతుది వారములో జనగామకు ఒక మార్వాడి సేటు వచ్చి సేటు చందులాలు అను వారి గృహమున విడిది చేసెనట. అతని వయస్సు ౩౦ ఏండ్లుండునట. ప్రజలకు వివిధ మగుజాడ్యములు, బాధలు అయినను అతని వద్దనున్నవని ఊరివారికి తెలిసి ప్రజలందరును అందరికిని అదిగావారి వద్దకు వెళ్లి తమయొక్క కష్టములను వారితో చెప్పుకొనుచుండిరట.

ఇట్లుండగా ఒకనాడు స్వామీ సేటుగారు ఊరిలోని పండరీభజనమండలి వారలకు ఇట్లుఒక వార్తపంపిరట, "ఈరోజు రాత్రి ౯ గంటలకు భక్తులందరును వచ్చి భజనచేసి ప్రసాదములు స్వీకరించి వెళ్లవలెను,, అని. అట్టి ఆజ్ఞననుసరించి మండలిభక్తులందరును పోయి సేటు స్వాముల వారి ముందు భజనచేయసాగిరి. సేటుస్వాముల వారు భజనము నందు కూర్చుండక లోపల ఒక భాగమున తెరలు కట్టి ఆ తెర అలో కూర్చుండి వీరలకు ప్రసాదము విచ్చుటకై ఏమియో చేయుచుండెనట. ఈస్థితిపై కొందరకు అనుమానము కలిగి తెరవద్దకు వెళ్లి చూడగా స్వాముల వారు దేవునిధ్యానించి మహత్తుచే రెండు సేర్లమిఠాయి నిరప్పించి దానిని భక్తులకు పంచిపెట్టిరో గా వీరిఅనుమానము మరింత ప్రబలమై కొందరు, ఇక్కడి జనులు చాలమంది ఉన్నారు, కనుక యింకా ప్రసాదము చాలదు మరికొంత తెప్పించవలెనని వారినిరట. దానిపై స్వాముల వారు ఇది యేసర్వరోగములపోగొట్టునట్టి ఔషధము అని చెప్పుచు లోనికి పోయి ఒక పళ్లెముపై గుడ్డ కప్పి తీసికొని వచ్చిరట దానిపై అనుమానముకల వారు అది ఖాళీపళ్లెమని గ్రహించి దానిపై గుడ్డతీయుమని అడిగిరట, గుడ్డను తీయక మొదట తెచ్చిన ప్రసాదమునుపంచిపెట్టుచుండగా ఒకనిమిఠాయిలో సన్నని పొట్లాలదారము వచ్చెను. దేవుని ప్రసాదములో దుకాణపు దారమేమిటని గుసగుసలాడుచుండగా యోగిగారు అదివినిరహస్యము బయటపడునని గ్రహించి కపటకోపమును నటించి మీరందరును నన్ను అనుమానించి అవమానపరచినందున నేను ఇదిగో పోవుచుంటినని బట్టలు వేసికొని ప్రక్క నందులాల్ గారియింటిలో నికిపోయెనట. ఇంతలో యోగిగారికి ఆశ్రయమిచ్చిన చందులాల్ గారు ఈయువకులకడకు వచ్చి యోగిగారిని వదలించి వెళ్ళగొట్టినందులకు యువకుల నుదూషించి యోగిగారిని పముచే ఎటుపోయిరోయని విచారించి వారందరికి అందుపైయువకులందరును చందులాల్ గారిని సమాధానపరచి మీరు యోగిగారిని మా కొప్పగించుమని చెప్పిమరల భజనచేయుచుండగా ప్రక్కయింటినుండి కోపముతగ్గిన యోగిగారు మరల ఆస్థానములో నికి చేరిరట. వారిని వారి సేటుగారికి ఒప్పగించి యోగి కలుపమనియు, మాధురియోగిగారుకూడా అమాంతముగ ఆవారనియు చెప్పగా మా యుద్దకు పోయిరి. మరలకొందరు యువకులు యోగిగారినికొన్ని ప్రశ్నలు అడుగదలచిగాగా వారిపై యోగిగారు కోపించి ఇప్పుడు సమయము కాదు రేపురమ్మనిరట. యువకులు వాటికి పోయి మరునాడుదయమున రాగా, సేటుస్వాములవారు పలాయనము చిత్తగించినట్లు తెలిసినదట.

యోగిగారు అవూరిలో ఉన్న కాలములో ఎవ్విరియోసిగరేటు పెట్టెలను, అగ్గిపెట్టెలను మందు పొట్లాలను మాయతో తెప్పించిరట. ఒక మహమదుకారుతో అతని యింటిలోని బ్రిజోరీని తెప్పించమంటే పరీక్షార్థమై తెప్పించగలనని చెప్పినారట. అదివినిఅక్కడి అందరును వారి మహత్తునువింతపడి యోగిసల హాద్వారా మహమ్మదుకారుకు అందరకు లివి గల రూ- అను చందాపుస్తకముచేసి యోగిగారిద్వారా బీదలకన్నదానముచేయవలెనని తలచిరట. కాని యోగిగారు అదబ్బుసంగతి కనుగొనకయే మాయమయిరట. అదబ్బునువారేమి చేయుదురో ఇంకను తెలియలేదని విలేఖరుడు తెల్పుచున్నాడు.

జపాను ప్రతికూల సభా పలితాలు పనివారికి శిక్ష

హైదరాబాదు ౪-౮-౪౨

సికింద్రాబాదునందు గతశనివారం సాయంత్రం జపాను దౌర్జన్య ప్రతికూల సభా సమావేశము జరిగినది. సిపర్యవసానం నేడు చార్మినారుదగ్గర సిగరెట్టు ఫ్యాక్టరీ పనివారిపై మోపబడినది. ఈ సమావేశమునకు పోవుటకు ౧.౪౦ లకు చేయువిధ నవ్విచే కమాటమింగం కట్టపని వీని ఒకదినము ఖైదుశిక్షతో తీరింది. ఈ విషయము తక్కువపనివారికి తెలియగనే వారందరూ మేనేజరుగారిదగ్గర కుపోయి, పనివారిని తొలగింపబడి వారు చేసిన నేరమేమియు లేదు గానవారిని వెంటనే పనిలోనికి తీసుకొనవలయునని ప్రార్థించినను మేనేజరుగారు ఉదాసీనముగనుండగ పనివారంతా పనిమానివేసి ఇంటికి పోయినారు. పనివారు ఈవిషయమున శ్రీ భగవాన్దాసుగారికిని శ్రీ శివరామ్దాసుగారికిని తంతిపూర్వకముగ తెలియబరచిరని తెలియుచున్నది.

యల్ : యక్ • యస్.

ప్రభుత్వమువారి బెదరింపు

సర్దారు పటేలుగారి సమాధానము

జూలై 28 వ తేదిన నడియాదులో శాంతిరాం దేవాలయములో బహిరంగసభ జరిగినది. గొప్పవానకురియుచుండినను చాలామంది సభకువచ్చిరి. అసభలో సర్దారువల్లభభాయి పటేలుగారు ఉపన్యసించిరి.

కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించినచో కఠినవిధానమును వలంబించి దానిని అణచివేస్తామని ప్రభుత్వమువారు బెదిరించుచున్నారుగాని వారు కఠినవిధానమువలన కాంగ్రెసు నణచివేయజాలరు.

ఇప్పుడు గాంధిమహాత్మునకు 73 వ యేడు జరుగుచున్నది. ఈవయసులో కూడ సత్యాగ్రహమును నడిపించుటకు ఆ మహాత్ముడు పూనుకొన్నాడు. ప్రభుత్వాధికారము భారతీయులవశము కావలెను. ఇండియా దేశము జపానువారివశము కాకుండ నివారించేయుప్పుడు మహాత్ముని ముఖ్యాశయము. బ్రిటిషు ప్రభుత్వమువారికి న్యాయము పరిరక్షణ మునకలిగించుటకును వారివిధానముపట్ల నైతికమైన సమ్మతిని తెలుపుటకును యిదివరకు సత్యాగ్రహము జరుపబడెను. వాటిలో ప్రజలందరును చేరలేదు ఇప్పుడు అహింసయందు కట్టినమ్మకముగలవారందరును దీనిలో చేరుటకర్హులే. జెయిళ్లకు తెల్లివంతమా క్రమముతో సత్యాగ్రహంబాధ్యతముగి లుదు. వారు చాలాకష్టము ననుభవించుటకు సిద్ధముగా నుండవలెను.

విదేశీయులు మనదేశముమీదికి యుద్ధానికివచ్చినచో కలిగెడి ప్రమాదమునకు స్వాతంత్ర్యమే సాధనముకొండదు. విదేశీయులు మనదేశముమీదికి యుద్ధానికి రాకపూర్వమే సత్యాగ్రహము మొదలు పెట్టవలెను. ఇండియాకు స్వాతంత్ర్యము నిచ్చినచో విదేశీయులు మనదేశముమీదికి యుద్ధానికి రానేరారు. ఇండియాలో నిసంపదలను విదేశీయులంపా ఇ ంటకుపోలుంబదు ప్రపంచములో అన్నిదేశాలలోను శాంతినెలకొల్పుటకు ఒకప్రపంచపురుషుడిదేశమునకు కావలెను. రేర్పడును ఇటువంటి యుద్ధములు జరుగకుండునట్లు మహాత్ముడు క్రొత్తదారిని చూపించును. మహాత్ముడు అతిదీర్ఘకాలమునుండి గుజరాతులో నివసించుచున్నాడు గనుక ఈ రాష్ట్రమువారు అందరును సత్యాగ్రహములో చేరవలెను.

కాంగ్రెసువైఖరిమారదు

అమెరి ప్రసంగముపై అజాదుగారి అభిప్రాయము

బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో ఇండియామంత్రి అమెరిగారు చేసినప్రసంగమునుగురించి మీ యభిప్రాయమేమని పత్రికలవిలేఖరులు గాంధిగారిని అడుగగా "హరిజన్" పత్రికకు వ్యాసము వ్రాయుపనిలో మునిగియుండుటవల్ల ఆ ప్రసంగమును చదువలేదని మౌనముగా ఏకింగించిరి-

అమెరీగారి ప్రసంగమును ఒకపత్రికా విలేఖకుడు చూపగా గాంధిగారుచదివి వ్రాతమూలకముగానే "ఇందుకు ఉత్తరముచెప్పుబాధ్యతకాంగ్రెసు అధ్యక్షులగు మౌలానా అజాద్ గారిది. కాబట్టి నేనేమియుచెప్పజాలను" అని తెలియబరచిరి-

కలకత్తాలోనున్న అజాద్ గారిని అడుగగా, వ్యాఖ్యానముచేయుటకు నిరాకరించుచు, అమెరీగారిప్రసంగములో క్రొత్తదేమియు లేదు. ఆ ప్రసంగఫలితముగా కాంగ్రెసువైఖరి మారదు." అని చెప్పిరి-

---

భారతదేశమునకు చైనావైజ్ఞానిక ప్రతినిధులరాక

చైనానుండి వైజ్ఞానిక, విద్యావిషయిక రాయబారవర్గమొకటి ఆగష్టుచివరలో, సెప్టెంబరు ప్రారంభంలో ఇండియాకు బయలుదేరునని చైనా ప్రభుత్వంవారుప్రకటించిరి. అందులోఅయిదుగురు సభ్యులుందురు- చైనామంత్రివర్గములోని రాజకీయవ్యవహారశాఖ డైరెక్టరుమిస్టరు గీగూ౦గారును విద్యాశాఖసహాయమంత్రి మిస్టరు యాంగ్ గారును నాయకులుగనుందురు-

---

కాంగ్రెసుకుసిక్కుల సహాయము

శిరోమణి గురుద్వార ప్రబంధకసమితియొక్క అధ్యక్షుడగుమాస్టర్ తారాసింగు గారు లాహోరులోనిశిక్కు నేతగారిచే శిరోమణి అకాలీదళము [illegible] కార్యదర్శియొక్కయు సర్దార్ ఈశ్వరసింగు మాఝైల్ గారియొక్కయు గౌరవార్థము ఏర్పాటుచేయబడిన సన్మానసభలో ఉపన్యసించుచు కాంగ్రెసుతల పెట్టిన సంగ్రామ విషయములో శిక్కుల వైఖరిని విశదపరచిరి-

ఈపోరాటముతప్పిపోవచ్చునని మాస్టర్ తారాసింగుగారుకోరిరి. కానిఒకవేళ ఆపోరాటమే జరుగుచో భారతదేశస్వాతంత్ర్యము కొఱకై చేయబడుచున్న కాంగ్రెసుఉద్యమమును ప్రతిఘటించేవాడొక్కడును కనిపించబోడనియు చెప్పిరి- కానిఇప్పుడు విదేశీయులు వచ్చి మీదపడుచున్న ఈసమయములో భారతీయప్రజలలో అంతర్గత ఐక్యముత్యము కలిగియుండుట అవసరమని చెప్పిరి-

సికిందర్ హయాత్ ఖాన్ గారికిని బలదేవసింగుగారికిని జరిగినఒడంబడికవల్ల సిక్కులు హిందువులనుండి వేరైరని సూచించుటతప్పనిరి- ఈరాష్ట్రములో శాంతినికాపాడుటకు ముసల్మానుల యొక్కయు హిందువులయొక్కయు విశ్వాసమును నిల్పుకొనుచు హిందువులకు సేవచేయుటకే కృషిచేయుచుండగలమని తారాసింగుగారుచెప్పిరి-

సర్దారు ఈశ్వర్ సింగు మాఝైల్ గారు ఉపన్యసించుచు భారతదేశస్వాతంత్ర్యమునకై పూర్వము అకాలీలుచేసిన గొప్పసేవను ప్రశంసించి, క్రొత్తఉద్యమము ప్రారంభించినచో అకాలీలుతమపూర్వచరిత్రకు అనుగుణముగ తోడ్పడగలరనిచెప్పిరి-

---

౧౨ హుర్ లను ఉరిదీయుట

అనేకనేరములకై ఉరిశిక్షవిధింపబడిన ౧౨ మందిహుర్ లు జూలై 30 వ తారీకున హైదరాబాదు (సింధు) జెయిలులో ఉరిదీయబడిరి. దీనివల్ల ఇంతవరకు ౪౫ మంది ఉరిదీయబడినట్లయినది-

---

అహింసా విజయము

ప్రపంచ చరిత్రలో గొప్ప ఘట్టమగును

గాంధిమహాత్మ- జోడుగారిప్రశంస

జూలై 28

"సండే డిస్పాచ్" అను పత్రికలో గాంధీమహాత్ముని జీవితము సారమును సంగ్రహముగ జి-ఇ-జోడ్ గారువ్రాసిరి- అందు ఈవిషయములు కలవు-

నేటిప్రపంచములోనున్న అయిదుగురుమహాపురుషులలో గాంధిగారొకరు- ఆయనను మీరు కలిసికొనినప్పుడు ఒకమహాతత్త్వముయొక్క సమక్షములోనున్నట్లుగా భావము కలుగుచుండును- ఆయనఒకవిధమైననిశ్చలతత్వమువల్ల నే నిశ్చలమును గాంచును. అసామాన్య మహాభాగ్యమును తెచ్చిన భావమును ప్రకటించుచుండును-

గాంధిగారుఅవలంబించెడి సాత్వికనిరోధపద్ధతి ఇదివరకెన్నడును జనబాహుళ్యము గాఆచరింపబడలేదు- అట్టిది అత్యుపయుక్తమని మనకు తెలియదు- అట్టివిజయముపద మైనయెడల హింసమహింసవల్లగాక తద్భిన్నమగు అహింసవల్ల జయించినయెడల అట్టివిజయముప్రపంచచరిత్రలో అప్రతిమానఘట్టము గానుండును- క్రీస్తు యీ అహింసాధర్మమునుగూర్చి స్పష్టముగా ఉపదేశించియుండినందున ఈఅహింసాతత్వమును క్రైస్తవులు విధిగా అనుసరింపవలెను-

తంత్రజ్ఞుడు

గాంధిగారు కేవలము యోగిపుంగవుడుమాత్రమేకాదు- ఆయన చాలతంత్రజ్ఞుడైన న్యాయవాది- ఆయనతనభావములను కప్పిపుచ్చుటకే భాషను ఉపయోగించునుగాని, భావములను వెల్లడించుటకుకాదు- కాని అభావగుంభనము ఆయనప్రయత్నపూర్వకముగ చేయునదికాదు- గాంధీగారు ప్రకత్త అనుచక్రవర్తివంటివాడు- కాని, ఆయనప్రవచనము చెప్పినది చెప్పినట్లు గాజరిగినయెడల, ఆయన మహాప్రభావము అంతటితో అంతరించును- ఆయనకు అంతరంగములో యీవిషయము తెలియును. ప్రతిఘటించుట, నిరోధించుట, అధిక్షేపించుట ఆయనపనియైయున్నది- అందువల్లనే ఆయన అధికారమును బాధ్యతను వహించుటను అంగీకరింపడు.

పశ్చిమకృష్ణ ఆంధ్రసభఎన్నికలు

31-7-42 వ జగ్గయ్యపేట రాధారంగంలో శ్రీ గట్టిపాటి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగిన పశ్చిమకృష్ణాంధ్రసభ్యుల సమావేశమున యీక్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు- శ్రీ కాకరపర్తి భావనారాయణ గారు.

ఉపాధ్యక్షులు- శ్రీ మతిబొడ్డపాటి శివాభాయమ్మ గారు,

,, అవాద్ మహబూబుఅలీ బేగు సాహెబు గారు.

,, శ్రీ పిన్నమనేని పున్నయ్య గారు.

ప్రధానకార్యదర్శి కోశాధికారి.	శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి గారు,
సంయుక్త కార్యదర్శి-	శ్రీ అనుముల రామగోవిందశర్మ గారు.

ఇంకమఱి౧౧మంది కార్యవర్గసభ్యులుగ ఎన్నుకోబడిరి- ఆంధ్రమహాసభా స్థాయిసంఘసభ్యులుగా శ్రీ శ్రీ శ్రీ అయ్యదేవర కుమారరాజా రంగయ్యప్పరావు ఎం. ఎ. గారు శ్రీ పిన్నమనేని పున్నయ్య గారు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి గారు శ్రీ కాకరపర్తి భావనారాయణ, అయ్యంకి వెంకటరమణయ్య, ఎద్దనపూడి రామబ్రహ్మం- గట్టిపాటి కృష్ణమూర్తి - కడియాల గోటయ్యచౌదరి గార్లు ఎన్నుకోబడిరి-

---

జి రఘునాథ్ మల్

బ్యాంకర్

అబిడ్ రోడు, హైదరాబాదు- దక్కను

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు:—

సెమ్యూల్స్ లైను సికింద్రాబాదు.

పతర్ ఘాటి [illegible]

మోటారును ఇష్టమువచ్చినట్లు నడిపి మనిషినిచంపుట

గతమాసంసికింద్రాబాదులో మిసెస్ రాబిన్సన్ అనే దొరసాని 30 మరియు 31 పై కృ పేర్ లో తప్పుడు దిశలో తనమోటారునునడిపించుచున్నదారు మెయిలు పత్రికా ప్రతినిధియగు శ్రీ రాంఅనేవారిపైనడిపించి ఆతనిచావుకు కారకురాలయ్యెను. కోర్టులో విచారణజరిపి ఆమె మోటారును తప్పుడుదిశలో నడిపించినట్లున్ను మహావేగంలో అశ్రద్ధగా మరుకుగా నడిపించినట్లున్నూ నేరపడిందనియు శ్రీ రాం చావుకుఆమెయె బాధ్యురాలనియు నిర్ణయించిరి- కానిదొరసానిగారికి శిక్షమాత్రము 300 రూ- జుర్మానాతో తేలిపోయింది- దానినుండి 200 రూ- చచ్చినవాని కుటుంబానికి చావుకునష్టప్రతిఫలంగా ఇచ్చేటట్లుతీర్పుచెప్పిరి-

---

సరస్వతిబ్యాంకు లిమిటెడ్

స్థాపితము — 1327 ఫసలి

హైద్రాబాదు కంపెనీలశాసనము నిబంధన (౪) సెక్షన్ ౧౩౨౦ ప్రకారము రిజిష్టరుచేయబడినది

ప్రధానకార్యాలయము గుల్బర్గాషరీఫ్	శాఖలు	స్టేషన్ రోడు హైద్రాబాదు / షాబాద్ ఇలాకా పాయగా

గుల్బర్గా నూతనవిద్యాలయమునకు సహాయార్థముగనే యీ బ్యాంకు స్థాపనచేయబడినది. అందుకై పైపాఠశాలకు దీనిలాభములో ఆరు అణాలభాగము ఏర్పాటుచేయబడినది. ఇంతులో రూ- ౨౫౦౧౫౪-౦ లు జమయున్నవి. ఇంతమించుగా మరియు [illegible] మొత్తం పాఠశాలకు ఇయ్యబడినది.

బ్యాంకుయొక్క వ్యవహారములు గుల్బర్గాలో హైద్రాబాదులోమరియు షాబాదులో జరుగుచున్నవి. ౧౩౩౦ ఫ. నుండి ౧౩౪౧ ఫ. వరకు భాగస్థులకు నూటికి ౧౨ రూపాయిలప్రకారము పంచిపెట్టబడినవి. బ్యాంకుయొక్క ప్రస్తుత వ్యవహారములకుగాను చాలినంత డబ్బుయున్నది. కాని పబ్లికుయొక్క ఇష్టములను పూర్తిచేయుటకై వేరువేరు స్థలములలో శాఖలనుస్థాపించి వ్యవహారము వృద్ధిచేయుటకై ప్రస్తుతముఉన్న మూలధనముచాలదు. బ్యాంకుపద్ధతిప్రకారము ఈవ్యవహారములో సాధారణ ప్రజలుగూడ పాల్గొని లాభము పొందుటకుగాను మూలధనమును ఇంకా ౯ లక్షలు అధికముచేసి మొత్తం ౧౦ లక్షలుచేయుటకుగాను సభ్యులందరి సమావేశములో నిర్ణయింపబడినది. మరియు ఇది జాయింట్ స్టాక్ కంపెనీల రిజిస్ట్రేషన్ కార్యాలయములో రిజిష్టరుచేయబడినది.

డైరెక్టర్ల బోర్డువారు ౬ అమర్దాదు ౧౩౫౧ ఫసలినాడు చేసినసభలో మామూలీవాటాలకొరకు మూలధనమునుండి కేవలము రెండులక్షలరూపాయీలుమాత్రమే మరియు ప్రిఫరెన్షియల్ వాటాలవారికి మూడులక్షలరూపాయీలు నూటికి ౭ రూపాయిలప్రకారముగా శాశ్వతలాభమునిచ్చుటకుతీర్మానించినారు-

వాటాలను కొనేషరతులను ప్రాస్పెక్టసునుండి తెలిసికొనవచ్చునుఅవి ప్రత్యేకముగా అచ్చువేయబడియున్నవి మరియు దానిలోనే దరఖాస్తుఫారముకూడాయున్నది- ఈ ప్రాస్పెక్టసు ప్రధాన కార్యాలయమునందును, శాఖలయందును, కంపెనీవారు అధికారమిచ్చిన యితరులవద్దనుదొరకును-

గోపాలరావు కార్యదర్శి
మరియు మ్యానేజింగ్ ఏజంట్

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనుటకై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతిశతి 5 వంతు ముందుగా చెల్లింపవలయును. రు. 100 లకు అంతకుమైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాతి బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతిశతి 5 గాని అంతకెక్కువగాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాల ద్వారము చెల్లింపవలయును.

(4) బాండు విలువపూర్తిచేయుటకై చెల్లింపబడిన కిస్తుమొత్తముపై బ్యాంకువారు నూటికి 3 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండుమొత్తముపూర్తిగా చెల్లించిన తరువాత ప్రతిశతి 3 1/2 వడ్డీలెక్కపోయి, బాండు దియ్యబడిన తేదినుండి సరియైనవడ్డీ చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తి మొత్తమును చెల్లించకముందే అవసరమైనయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియుకమీషను తీసుకొనకయే దానిపైయింకా చెల్లింపవలసిన పైకమును పట్టుకొని మిగతపైకమునిత్తురు.

హైదరాబాదు-దక్కన్
28—6—42

మేనేజరు.
కె. జె.. వికాజీ

చందా వివరాలు
సంవత్సరము చందా 5 హాలీ రూపాయిలు
ఆరునెలలకు „ 3-౧౦-౦ „
విదేశములకు సం॥ చందా ఒక గిన్నీ
విడిప్రతిక ౦-౧-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 27 | Published on every Monday and Thursday — Hyderabad Dn. 6—8—1942

"విూప్రజలఅదరాభిమానములను చూఱగొనుడు"

సంస్థానాధీశులకు మహాత్ముని హితోపదేశము

గాంధిమహాత్ముడు 'హరిజన' పత్రికలో ఈ క్రిందివ్యాసము వ్రాసినాడు:—

అహమ్మదాబాదు, అగస్టు

"అనేకమంది సంస్థానాధీశులను కలియగుదురు. అందుకొందరిని బాగుగా ఎరుగుదును. వారి అభివృద్ధిని కోరుచున్నాను."

[illegible]

...వర్తకవ్యాపారములను వృద్ధిచేయుటకును? దరిద్రులకును కలిసి పంచుకొనుటకు ఏమియు లేదు వారిదారిద్ర్యము అవస్థలు: భాగ్యవంతులైనవారే ముందడుగు వేయవలె. వారమువారము బ్రిటిషు అధికారులకు ... ఈ విన్న...

[illegible]

...సేనంతయు ఆస్తంభా కోఘాతభూతమైన ప్రజాసామాన్యమును కదలించవలదని నా ... అట్లు చేయుటకు గొప్ప ప్రమాదకరమైనపని: ఈ అపాంతరమును తప్పించుటకు ఎంతైన కృషిచేయుడు! అందుకే ఈ విన్నపము చేయుచున్నాను.

కాంగ్రెసుపట్ల హిందూ మహాసభ వైఖరి

శ్రీ వీర సావర్కర్ ప్రకటన

పూనా, అగస్టు

"హిందూమహాసభ కోర్కెలను పాటించుచు కాంగ్రెసు నిస్సందిగ్ధమైన ప్రకటన గావించి నట్లయితే దేశస్వాతంత్ర్యము కొరకు నడుపబడు ఏ ఉద్యమమునకైనను హిందూమహాసభ సహకారము చేయును. ఆకోర్కెలివి:- ఇండియాలోని ప్రతి ... జనాభా లెక్క ప్రకారం ఆయా ... శాసనసభలలో ప్రాతినిధ్యము నిచ్చుట ...

[illegible]

"ఇండియాకెవ్వడైతేనుండె నందు ..."

ఈ బెదరింపులకు కాంగ్రెసు లొంగదు

సర్దారు పటేలుగారి ప్రకటన

బొంబాయి, అగస్టు ౨,

చౌపాటిబహిరంగసభలో నుపన్యసించుచు వల్లభాయిపటేల్ గారిట్లు చెప్పిరి-

కాంగ్రెసును ప్రతిఘటించుటలో బ్రిటను ఆ అతిరిక్త నవాటకము చేయవలసినదని బ్రిటిషు మంత్రి క్రిప్సుగారు కోరిరి- ఎవరు ప్రతికూలము గానున్నను ఎట్టిఫలితములు కలిగినను కాంగ్రెసు తన ఉద్యమము సాగించితీరును-అధికార వాంఛతో కాంగ్రెసు ఈ ఉద్యమమును తలపెట్టలేదు- బ్రిటిషువారు అధికారము భారతీయులపర మొనర్చుటకే కాంగ్రెసుకు కావలెను-

కాంగ్రెసు కార్యసంఘ తీర్మానమును గురించి ...

[illegible]

మహాత్మా గాంధిగారిచే ప్రారంభింపబడును. ఈ కాంగ్రెసు ఉద్యమమువల్ల ఎట్టిఫలితములు కలుగునో కాంగ్రెసు కార్యసంఘము ... గా చింతించిరో నిశ్చయముగా వచ్చినది- ఇకఏమైనను సరే దానిని అమలుజరిపితీరును.

సాంఘిక దురాచారములు

బొంబాయినగరంలో కామాటిపురము ఆర్యసమాజమునుండి ఏస్.బి- కృష్ణగారిట్లు తెలుపుచున్నారు;—

హిందూజాతిలో స్త్రీ జీవనము ఎట్టిదుస్థితిలో ఉన్నదో యీ క్రిందివిశేషములబట్టి చూడదగును- వీరికి మానవోచితమైన అధికారములు ప్రాప్తించలేదు- తలిదండ్రులువీరిని భారరూపముగా తలతురు- ఇదేకారణంవల్ల వీరివిషయమై పేదభావముతో చూతురు- నాగరకులము సంస్కర్తలము అని చెప్పుకొనువారుకూడ యీ అన్యాయములకు బోరబడుచుండ అజ్ఞానులు మరియు బుద్ధిహీనులకు వారి సంగతిఏమి! ఒకసోదరితన దుఃఖకథను యీరీతి వ్రాయుచున్నది-

"ప్రియమహాశయ సవినయనమస్తే ఆర్యా! మీరు సాంఘిక ప్రశ్నలు విచారవిమర్శచేసి ...

[illegible]

...ప్రేమపాత్రులైయుండవలెనని నా ఉద్దేశము-

ఏమికారణం ఫలించి నాజనకుని హృదయమునందు ... నా స్త్రీత్వమైన కృపాదృష్టి ... ప్రారంభింపరా!

ఇట్లు మీ సోదరి: సుశీల-(నాగపూర్)

"వెల్లిపొందు" అనుట న్యాయమే!

తిరుపత్తూరులోని క్రైస్తవ ఆశ్రమ అధికారులగు డాక్టర్ ఫారెస్టర్ పేటను అను ఆంగ్లేయులు ఇట్లు ప్రకటించినారు-

"నా సోదర బ్రిటిషువారి-బ్రిటిషు అధికారమును వెంటనే రద్దుచేయవలెనని కాంగ్రెసు వారు కోరిక కోరిన మనము సహజముగా అసహ్యించుకొంటాము- మరియు ఇట్టి సమయంలో అసంభవమనికూడా అనిపించుతాము- కానిమనము నిష్పక్షపాత బుద్ధితో ఆలోచించిన కోరిక న్యాయమైనదనియు మంత్రిమండలి వారందరును నిర్ణయించుకొన్న ఆదర్శానికి అనుగుణ్యంగా ఉన్నదనియు మనకు తెలియరాగలదు-ఇంకా ఏమన్నా అంటే ఈకోరిక ఎన్నడో చాలాకాలము క్రిందటనే యుద్ధారంభమునాడే రావలసియుండెను.

సుబేదారుగారితీర్పువల్ల ప్రజల అసంతృప్తి.

ఇల్లెందు-

[illegible]

Printed and Published by C. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.